కోకాపేట మగ్గా విలేజ్‌లో అక్షింతల పంపిణీ



ఖానాపూర్‌లో శ్రీరామ అక్షింతల పంపిణీని ప్రారంభించిన నాయకులు



మంచిరేవుల బాలాజీనగర్ కాలనీలో అక్షింతల పంపిణీలో పాల్గొన్న భక్తులు



ప్రతి ఇంటికీ శ్రీ రాముని అక్షింతలు

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటికీ అయోధ్య రామాలయం నుంచి వచ్చిన శ్రీరాముని అక్షింతలను చేర్చేందుకు రామ భక్తులు కృషి చేస్తున్నారని కోకాపేట కౌన్సిలర్ ఆర్. ఆదిత్యరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కోకాపేటలోని మగ్గా విలేజ్ గేటెడ్ కమ్యూనిటీలో ప్రతి ఇంటికి అక్షింతలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశబ్దాల నిరీక్షణ తర్వాత అంగరంగ వైభవంగా నిర్మితమైన రామలయం నుంచి వచ్చిన అక్షింతలు ఇంట్లో ఉండటం ఎంతో శుభ సూచకమన్నారు. ప్రజలు అక్షింతలు ఎక్కడ పంపిణీ అవుతున్నాయో తెలుసుకుని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు దివిరెడ్డి, రాంపాల్‌రెడ్డి, శంకర్‌లతో పాటు ఆర్‌ఎస్ఎస్, వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శ్రీరాముని దివ్య అక్షింతలతో భక్తులు



బస్తీల్లోని ఇంటింటికి అయోధ్య రామ మందిరం అక్షింతల పంపిణీ

అత్తాపూర్: అయోధ్య భవ్య రామ మందిర నిర్మాణం పూర్తవుతున్న సందర్భంగా అలాంటి మందిరం నుంచి దేశంలోని ప్రతి ఇంటికి శ్రీరాముని దివ్య అక్షింతలను అందించాలనే దృఢ సంకల్పంతో సోమవారం హైదర్‌గూడ గ్రామంలోని గడప గడపకు అక్షింతలు పంపిణీ చేయడం జరిగింది. ఈ క్యాక్రమంలో సన్నివేలి నరసింహా రెడ్డి, సులిగే వెంకటేష్, ధనుంజయ, గౌతమ్, భరత్, రాకేశ్, స్వరూప, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి శ్రీ రామ అక్షింతలు

మణికొండ: శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు వారు పంపిన అయోధ్య శ్రీ రాముని అక్షింతలను నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్, మంచిరేవుల గ్రామాలలో సోమవారం ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్షింతలను ఇంట్లోని పూజా మందిరంలో నిల్వ ఉంచుకోవాలని సూచిస్తున్నారు. ఈనెల 22వ తేదీన శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట జరిగే రోజు ప్రతి ఇంటి ముందు ఐదు దీపాలను వెలిగించాలన్నారు. ఈ కార్యక్రమంల్లో బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు డి. లక్ష్మీనారాయణ, ఆర్‌ఎస్ఎస్ నాయకులు సురేష్‌ముదిరాజ్, శివరాజ్‌లతో పాటు రెండు గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

బస్తీల్లోకి అయోధ్య అక్షింతలు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్‌లోని శ్రీ రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర నుంచి వచ్చిన అక్షింతలు మాణిక్యమ్మ కాలనీ, బాబు జగ్జీవన్ రామ్ బస్తీల్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, డివిజన్ అధ్యక్షులు జి. బాబురావు, ఆర్‌ఎస్ఎస్ నగర సంపర్క్ విభాగ్ నరముని పెంటయ్య, ధర్మ జాగరణ ప్రముఖ్ వై. గోపాల్, ఇ. వేణుగోపాల్, శ్రీకాంత్, లక్ష్మణ్, పి. గిరి, రాజు, గణేష్, అరుణ్, మురళీ, పవన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి సంఘం కేలండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సరం కేలండర్‌ను ఆవిష్కరించిన నరేందర్‌ముదిరాజ్

మణికొండ: మహర్షి బోయ వాల్మీకి సంఘం 2024 సంవత్సరం కేలండర్‌ను మణికొండ మున్సిపల్ చైర్మన్ కె. నరేందర్‌ముదిరాజ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి కలిసి రావాలని, అనుకున్న పనులు పూర్తి కావాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కె. లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్, కోఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్, బి. సాయిరెడ్డి, మహేశ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వాల్మీకి సంఘం అధ్యక్షుడు టీ. శ్రీనివాస్, నాయకులు విజయనాయుడు, రాజు, సహదేవ నాయుడు, వెంకటేష్, రామకృష్ణ, రమేష్, జయకృష్ణ, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

అత్తాపూర్: నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని సోమవారం శ్రీనగర్ కాలనీలోని ఆమె నివాసంలో నాయకులు కలిసి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, జాలిగం చిత్తారి, రాజేంద్రనగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు



చార్మినార్: కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రచార, ప్రణాళిక కమిటీ కన్వీనర్ అలీ మస్కతి సోమవారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలీ మస్కతి మాట్లాడుతూ.. ఈ ఏడాదిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలన్నారు.

గవర్నర్‌కు..

గౌలిపురా: గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌చార్జి, లాల్‌దర్వాజా మహంకాళి ఆలయ మాజీ చైర్మన్ కె.వెంకటేష్ సోమవారం రాజ్‌భవన్‌లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా గవర్నర్‌ను వెంకటేష్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.





డాక్టర్ నాగేందర్‌కు ..

అఫ్జల్‌గంజ్: నూతన సంవత్సర వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉస్మానియా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్‌కు ఆర్ఎంఓ డాక్టర్ ఎండీ రఫీ తదితరులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

డ్రంకేన్ డ్రైవ్‌లో

57 మందిపై కేసులు నమోదు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 31 డిసెంబర్‌ను పురస్కరించుకొని ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజామున వరకు నిర్వహించిన డ్రంకేన్ డ్రైవ్‌లో 57 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ బోసు వెల్లడించారు. 31 డిసెంబర్‌ను పురస్కరించుకొని రాత్రి 10 గంటల నుంచి ఆరాంఘర్ చౌరస్తా, కాటేదాన్, ఈశ్వర్ థియేటర్, మోయినాబాద్ ప్రాంతాల్లో డ్రంకేన్ డ్రైవ్‌లను ఏర్పాటు చేశామన్నారు. డ్రంకేన్ డ్రైవ్‌లో మొత్తం 57 మంది మద్యం తాగి వాహనాలను నడిపించినట్టు గుర్తించామన్నారు. వారందరిపై కేసులు నమోదు చేశామన్నారు. ప్రధాన రహదారులపై ట్రాఫిక్ పోలీసులతో ఏర్పాటు చేసిన బందోబస్తు కారణంగా ఎలాంటి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడలేదన్నారు. అలాగే ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా బందోబస్తు చర్యలను చేపట్టామన్నారు.

మణికొండ: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై నార్సింగి పోలీసులు కేసులు నమోదు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్, నార్సింగి, కోకాపేట తదితర ప్రాంతాలలో ఆదివారం రాత్రి 8 గంటల నుంచి వాహనాల తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా 81 మంది పై కేసులు నమోదు చేశారు. వారందరినీ త్వరలోనే కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు తెలిపారు.

యువత దురలవాట్లకు

దూరంగా ఉండాలి

గోల్కొండ: యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని గోల్కొండ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. సోమవారం ఆయన గోల్కొండ కోట చౌరస్తా వద్ద నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ రహిత హైదరాబాద్‌గా మార్చడమే పోలీసుల లక్ష్యమన్నారు. మాదకద్రవ్యాల సేవనం, అక్రమ రవాణాతో పాటు వాటి అమ్మకం దారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులు ఆబిద్, ఇలియాస్ ఆలీ, పరమానందం, ఆజామ్‌ఖాన్ తదితరులున్నారు.



స్పీకర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నరేందర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

రాజేంద్రనగర్: నూతన సంవత్సరంలో అందరు బాగుండాలి... అందులో నేనుండాలని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పలుగుచెరువు మహేష్ ఆ దేవుణ్ణి కోరారు. నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా సోమవారం తెలంగాణ శాసనసభా స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టీ. ప్రకాశ్ గౌడ్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పలుగుచెరువు మహేష్

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కస్తూరి నరేందర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివరాంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల శివ ముదిరాజ్ మాట్లాడుతూ... నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నియోజకవర్గం ఇన్‌చార్జిని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపినట్లు వెల్లడించారు. నూతన సంవత్సరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని... పార్టీ పటిష్టతకు మరింత పాటు పడాలని నరేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నరేశ్, వెంకటేశ్, బాబురావు, సుమన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరణ



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ చాత్తార శ్రీ వైష్ణవి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, తలారీ పాండుల చేతుల మీదుగా ఈ నూతన సంవత్సర కేలండర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరం సరికొత్త ఉత్సాహాన్ని నింపాలి

లక్డీకాపూర్ : నూతన సంవత్సరం సరికొత్త ఉత్సాహాన్ని నింపాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆకాంక్షించారు. సోమవారం కొత్త సంవత్సరం సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయన్ని కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. హైదర్‌గూడలోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆయన్ని కలిసిన వారిలో పలువురు కాంగ్రెస్ నాయకులతో పాటు జయేంద్ర ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఎండి మహాళి వెంకటరాజు, సంస్థ ప్రతినిధి మహాళి రాజేష్ తదితరులు ఉన్నారు.

ఎస్కీ అభివృద్ధికి కృషి చేస్తాం

రాయదుర్గం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా('ఎస్కీ')లో వేడుకలు నిర్వహించారు. ఎస్కీ అభివృద్ధికి కృషి చేస్తామని, కస్టమర్ సేవలను అందించేలా చూస్తామని ఎస్కీ చీఫ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎస్ లక్ష్మీకాంత రావు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ రామేశ్వరరావు మాట్లాడుతూ ఎస్కీలో ఈ ఏడాది టెక్నో హబ్‌ని ప్రారంభిస్తామన్నారు. సైబర్ సెక్యూరిటీ, ఆర్బిట్రేషన్‌లో సర్టిఫికేట్ కోర్సులను ప్రవేశ పెట్టేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం కేక్ కట్ చేశారు.

కిటకిటలాడిన ఆలయాలు

రాయదుర్గం: నూతన సంవత్సరంను పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. టెలికామ్‌నగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అలాగే జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని రాజరాజేశ్వరిసమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయం, గచ్చిబౌలి శివసాయిక్షేత్రం, రాయదుర్గంలోని నర్సింహ్మాస్వామి ఆలయం,వెంకటేశ్వరస్వామి ఆలయం, ఊరపోచమ్మ ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం, ఇతర ఆలయాలు, గోపన్‌పల్లి, నానక్‌రాంగూడలోని రంగనాథస్వామి ఆలయం, గౌలిదొడ్డిలోని శివాలయం, మధురానగర్, సాయిఐశ్వర్య, సాయివైభవ్ కాలనీలలోని ఆలయాల్లో పూజలు చేశారు. కాగా టెలికామ్‌నగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 కేలండర్‌ను ఆలయ నిర్వాహకులు రవీందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఆలయ అర్చకులు వివివిఎస్ శర్మ, ప్రసాద్, శర్మ ఆవిష్కరించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు కేలండర్‌లను పంపిణీ చేశారు.

గణేష్‌గడ్డ దేవస్థానంలో..

పటాన్‌చెరు టౌన్: నూతన సంవత్సరం నేపథ్యంలో రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ ఈఓ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంతోష్ జోషి, జగదీశ్వర్‌స్వామి, చంద్రశేఖర్, అయ్యప్ప మాట్లాడుతూ... ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం సాగుతుందని ఆలయ జూనియర్ అసిస్టెంట్లు మల్లికార్జున్, ఈశ్వర్లు తెలిపారు.

షేక్‌పేట్‌లో ఉచిత వాటర్ క్యాంప్



ఉచిత వాటర్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న జలమండలి డీజీఎం ఖాజా జవహర్‌అలీ తదితరులు

గోల్కొండ: ప్రజా పాలన సభ కేంద్రాల వద్ద ఉచిత తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేయిస్తున్నామని షేక్‌పేట్ జలమండలి డీజీఎం ఖాజా జవహర్‌అలీ అన్నారు. సోమవారం ఆయన షేక్‌పేట్ బీజేఆర్ కమ్యూనిటీహాల్ వద్ద ఉచిత తాగునీటి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలన కార్యక్రమం కోసం వచ్చే ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడకుండా ఈ క్యాంప్‌ను ఏర్పాటు చేశామన్నారు. షేక్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, సదానంద్, రమేష్, ముజీబ్ తదితరులున్నారు.

అసోసియేట్ ఎడిటర్‌గా ప్రొ. గణపతి వైతీశ్వరన్

రాయదుర్గం: బులెటిన్ ఆఫ్ మెటీరియల్స్ సైన్స్‌కు అసోసియేట్ ఎడిటర్‌గా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ గణపతి వైతీశ్వరన్‌ను ఆహ్వానించారు. హెచ్‌సీయూలోని స్కూల్ ఆఫ్ ఫిజిక్స్‌లో ప్రొఫెసర్ అయిన గణపతి వైతీశ్వరన్ 2024 జనవరి నుంచి డిసెంబర్ 2026 వరకు ఎడిటోరియల్ బోర్డ్‌లో అసోసియేట్ ఎడిటర్‌గా పనిచేస్తారు.

అయ్యప్ప స్వాముల శబరిమల యాత్ర



బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ శ్రీ జ్ఞాన వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి అయ్యప్ప స్వాములు ఇరుముడులు కట్టుకోని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరారు. 41 రోజుల దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములు 40 మంది శబరియాత్రకు తరలివెళ్లారు. ఉదయం దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అయ్యప్ప స్వామి ఇరుముడులు కట్టుకోని స్వామి వారి దర్శనానికి పయణమైయ్యారు. ఈసందర్భంగా ఇరుముడులు కట్టుకున్న స్వాములకు జ్ఞాన వెంకటేశ్వర స్వామి కమిటి సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ పూజల్లో ఆలయ కమిటి అధ్యక్షులు రామచంద్రయ్య, ఉపాధ్యక్షులు తలారి ప్రేమ్‌కుమార్, నరేందర్ గురుస్వామి, సుధాకర్ గురుస్వామి, తలారి రమేష్, నవీన్ గురుస్వామి, రాజశేఖర్, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం

మణికొండ: కొత్త సంవత్సరంలో తమ ఆశలు, ఆశయాలు నెరవేరాలని, తమ కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల ప్రజలు స్వాగతం పలికారు. కేక్ కటింగ్‌లు, గేటెడ్ కమ్యూనిటీలలో ఆట, పాటలు, సోమవారం ఇష్ట దైవాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం సాయంత్రం నుంచే కొత్త సంవత్సరం కేక్‌లు, స్నాక్స్‌లు కొనుగోలు చేసేందుకు ఎక్కువ మంది రావటంతో బేకరీలు సందడిగా మారాయి. సోమవారం దేవాలయాలకు భక్తులు అధికంగా తరలిరావటంతో సందడిగా మారాయి.



నార్సింగిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావు



అలకాపూర్ రామాలయంలో పూజలు చేసిన బీఆర్ఎస్ నాయకులు



నార్సింగిలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ ఉషారాణి, మహిళలు

గోషామహల్‌లో బీఆర్ఎస్ పటిష్టతకు కృషి



అబిడ్స్: గోషామహల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను పటిష్ట పర్చేందుకు కృషి చేస్తానని బీఆర్ఎస్ నాయకులు, గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నెంబర్-1 స్థాయిలో ఉండే విధంగా బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేస్తామని గోషామహల్ అసెంబ్లీ నుంచి అత్యధిక ఓట్లు వచ్చేలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే భారీ ఎత్తున ఆందోళనలు చేపడుతామన్నారు.